క్లుప్తంగా

న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు



రిలే నిరాహార దీక్షలు చేస్తున్న న్యాయవాదులు

ధర్మవరం అర్బన్: భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర కోరారు. పట్టణంలోని కోర్టు ముందు బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. న్యాయవాదులు ఎంపీ సుబ్బారావు, కృష్ణ మూర్తి, విజయ రాఘవేంద్ర, కృష్ణమోహన్, సుమలత, లక్ష్మినారాయణ దీక్షలో కూర్చున్నారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

ధర్మవరం రూరల్: ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ధర్మవరం మండల ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం ఏపీఓ అనీల్ కుమార్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ నెల 18న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అశోక్, రమేష్, ఓబిరెడ్డి, నరసింహులు, పోతలయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టీకాలే చిన్నారులకు శ్రీరామరక్ష



తాడిమర్రిలో చిన్నారులకు టీకాలు వేస్తున్న దృశ్యం

తాడిమర్రి: వ్యాధి నిరోధక టీకాలే చిన్నారులకు శ్రీరామ రక్షని పీహెచ్‌ఎస్ లక్ష్మీదేవి పేర్కొన్నారు. బుధవారం స్థానిక వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో ఏఎన్‌ఎం కోమలి నిర్వహించిన చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఆమె మట్లాడుతూ ప్రతి తల్లి పిల్లలకు నిర్దేశించిన గడువులోగా బీసీజీ, డీపీటీ, ఎంఎంఆర్, నిమోనియా తదితర టీకాలను తప్పని సరిగా వేయించాలన్నారు. పప్పుధాన్యాలు, కోడిగుడ్లు, పాలు, పండ్లు తదితర తాజా ఆహార పదార్థలను తినిపించాలన్నారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ధనమ్మ, లక్ష్మీనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దివ్యాంగులు

తలుపుల: అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా బుధవారం ఆర్డీటీ ఏటీఎల్ లక్ష్మన్న ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. దివ్యాంగులను సకలాంగులతో సమానంగా చూడాలని కోరారు. రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలన్నారు. అనంతరం ఆర్డీటీ కార్యాలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కిరణ్‌మోహన్‌రావు, మండల కన్వీనర్ పయాజ్ అహమ్మద్, ఆర్ఐ శ్రీనివాసులు,వికలాంగ సంఘం అధ్యక్షులు శ్రీరాములు, శ్రీనివాసులు, బాబావలి, బాబ్జాన్, గంగరాజు, క్రిష్టప్ప పాల్గొన్నారు.

క్రీడాకారులకు చక్కటి అవకాశం

ఎన్‌పీకుంట: యువతలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమం నిర్వహిస్తోందని ఎంపీడీఓ ఆదినారాయణ తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం వ్యాయామ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా క్రీడల్లో పాల్గొనడానికి 4,229 మంది ఆయా సచివాలయాలలో రిజిస్టర్ చేసుకున్నారని వివరించారు. క్రీడల నిర్వహణలో ప్రభుత్వం సూచించిన విధంగా నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓలు గోపాల్‌నాయక్, సుబ్బిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రమేష్‌నాయుడు, ముబారక్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

15 నుంచి ఆటల పోటీలు



పీడీలకు సామగ్రి అందజేస్తున్న దృశ్యం

కదిరి టౌన్: 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ వార్డులో ఈ నెల 15 నుంచి 21 వరకూ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు తెలిపారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో బుధవారం ఎంఈఓలు, పీడీలతో సమావేశం నిర్వహించారు. క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీనాయకుడు పరికి సాధిక్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు చిరునామా జగన్



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

ఎన్‌పీకుంట: రాష్ట్రంలో సంక్షేమ పాలనకు చిరునామాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మండెంవారిపల్లి గ్రామానికి నూతనంగా నిర్మించిన తారురోడ్డును నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో సంక్షేమ పథకాల అమలుతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయన్నారు. ఎన్.పీ.కుంట–గాలివీడు ప్రధాన రహదారి నుంచి మండెంవారిపల్లి మీదుగా గెంగినాయునిపల్లి వరకు రూ.1.37 కోట్ల ఏపీఆర్ఆర్‌పీ నిధులతో చక్కటి మన్నిక కలిగిన తారు రోడ్డు ఏర్పాటు చేశామన్నారు. మాటకు కట్టుబడి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించారంటూ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటిరాము, మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్లు బయారెడ్డి, క్రిష్టారెడ్డి, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ జయరామిరెడ్డి, మాజీమార్కెట్‌యార్డ్ చైర్మన్ రాఘవయ్య, మాజీ ఎంపీపీ సోమిరెడ్డి, నాయకులు తిరుమల నాయుడు, వెంకటరామిరెడ్డి, అల్లాబక్షు, హనుమంతురెడ్డి, రంగారెడ్డి, ఆటోకిష్టా, గోవిందు నాయక్, నారాయణస్వామి, ఉపసర్పంచులు భాస్కర్‌రెడ్డి, రామక్రిష్ణ, గ్రామకన్వీనర్లు శేఖర్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటరు జాబితా సిద్ధం చేయాలి

తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలని తహసీల్దార్ నరేంద్రకుమార్‌కు ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి సూచించారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో తహసీల్దార్, నాయకులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు చేపట్టిన ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై తహసీల్దార్‌తో ఆరా తీశారు. డబుల్ ఎంట్రీలను తొలగించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అసైన్డ్ మెంట్‌కు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.

నివాళి

మండల పరిధిలోని బలిజపల్లికి చెందిన డీలర్ క్రిష్ణమూర్తి అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి నాయకులతో కలిసి గ్రామానికి చేరుకొని మృతదేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు.

- ధనియానిచెరువు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త మహబూబ్‌పీరా (31) గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామానికి చేరుకుని మృతదేహానికి నివాళులర్పించారు. స్థానిక సర్పంచ్ దిల్షాద్ చేతుల మీదుగా రూ.10,000 ఆర్థికసాయం అందించారు.

పార్టీలకతీతంగా సంక్షేమం



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

ఓడీచెరువు: అర్హత ఉంటే చాలు పార్టీలకతీతంగా సీఎం జగనన్న సంక్షేమ పథకాలు అందించారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మిట్టపల్లి సచివాలయ పరిధిలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం హయంలో జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి వారి పార్టీకి చెందిన వారికి లేదా లంచమిచ్చిన వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందించారన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఒక్క రూపాయి లంచం తీసుకోకుండా పథకాలు అందిస్తున్నామన్నారు. ఓడీచెరువు మండలంలో నేషనల్ హైవే కారణంగా ప్రతి రైతు భూమి విలువ అమాంతం పెరిగిపోయిందని, దీన్ని కొంత మంది స్వార్థ రాజకీయ నాయకులు ఓర్చుకోలేక పోతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస రెడ్డి, జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి,ఎంపీపీ పర్వీన్ భాను,రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షామీర్ భాషా, రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ శేషు రెడ్డి, జేఏసీ కన్వీనర్ ఆనందరెడ్డి, బూత్ లెవెల్ మేనేజర్ గోవర్ధన్ రెడ్డి, టౌన్ కన్వీనర్ క్రిష్టారెడ్డి, జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షులు రంగారెడ్డి,రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి అశ్వర్థరెడ్డి, సర్పంచ్ సాజియా,ఎంపీటీసీ రమణ, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జౌలిబాబా, సీనియర్ నాయకులు నాగుర్,శివారెడ్డి,నారాయణప్ప, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు గడప గడపకూ..

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం సిద్దరాంపురం పంచాయతీ పరిధిలోని దూపంపల్లి, తరుగువాండ్లపల్లి, చంద్రాయునిపల్లి, కొట్టాలపల్లి గ్రామాలలో గురువారం, సిద్దరాంపురంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుందని మండల కన్వీనర్ సుధాకర్ తెలిపారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి హాజరవుతున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, అధికారులు కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



పైపులైను శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ముదిగుబ్బ: ముదిగుబ్బ పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సత్యసాయి పంప్ హౌస్ వద్ద జలజీవన్ మిషన్ పథకం ద్వారా రూ.50.42 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన పైపులైను పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పైపు లైను నిర్మాణ పనులు పూర్తి కావడంతో 10 లక్షల లీటర్ల నీరు పట్టణానికి అందుతుందన్నారు. మండల కేంద్రంలో 5 ఓవర్ హెడ్ ట్యాంకులు ఉన్నాయని, జేజేఎం ద్వారా ప్రతి ఇంటికీ కొళాయి కనెక్షన్లు ఇచ్చామన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో జరుగుతోందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఎమ్మెల్యేలను నిత్యం ప్రజల మధ్య ఉండాలని ఆదేశించారని, సీఎం ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రతి ఎమ్మెల్యే ప్రజల మధ్య ఉంటున్నారన్నారు.టీడీపీ హయాంలో ఏ రోజూ ఎమ్మెల్యేలు గ్రామాలను సందర్శించిన దాఖలాలు లేవన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగేంద్ర, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంపీపీ ఆదినారాయణ, మండల కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి, మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, సర్పంచ్ లక్ష్మిదేవి, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, భాస్కర్, చంద్రాయుడు, సేవే నాయక్, రామక్రిష్ణ, ప్రతాప్‌రెడ్డి, తదితరులున్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

ముదిగుబ్బ: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. రూ.6.75 కోట్లతో పూర్తయిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదిగుబ్బలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు, జీజీఎం నిధులు, జిల్లా పరిషత్ నిధులు, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు తదితర నిర్మాణ పనులను చేపట్టామన్నారు. రూ.680 కోట్లతో జిల్లేడు బండ ప్రాజెక్ట్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు.

లో ఓల్టేజీకి శాశ్వత పరిష్కారం

విద్యుత్ సరఫరాలో లో ఓల్టేజికి శాశ్వత పరిష్కారం లభించిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణంలో రూ.18 లక్షలతో నిర్మించిన సెక్షన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మంగళమడకకు త్వరలో సబ్‌స్టేషన్ మంజూరవుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ సురేంద్ర, కాంట్రాక్టర్లు ప్రభాకర్ రెడ్డి, రామమోహన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, యోగీశ్వరరెడ్డి తదితరులున్నారు.

ఎస్పీకి సన్మానం



ఎస్పీ మాధవరెడ్డిని సన్మానిస్తున్న రామమోహన్‌రెడ్డి

పుట్టపర్తి: జిల్లా ఎస్పీ మాధవరెడ్డిని రెడ్డి సంఘం నేతలు బుధవారం సన్మానించారు. బుక్కపట్నానికి వచ్చిన రెడ్డి సంఘం నేత, ప్రముఖ కాంట్రాక్టర్ రామమోహన్‌రెడ్డి తదితరులు ఎస్పీని కలసి సన్మానించారు.

బాధ్యతల స్వీకరణ



ఎస్ఐ వెంకటరమణ

ఎన్‌పీకుంట: మండల ఎస్ఐగా ఎన్.వెంకటరమణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. ఎస్ఐకు ఎంపీటీసీ సభ్యుడు తిమ్మారెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్ ఓబుళరెడ్డితో పాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో సత్తా



సత్తా చాటిన బాలికలు

పుట్టపర్తి: బాపట్లలో జరిగిన 42వ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో బుక్కపట్నం కస్తూర్బా బాలిక పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారు. తేజస్విని, జ్యోష్న, నవ్య, పెద్దక్క, వెన్నెలబాయి, సుస్మిత రన్నర్స్‌గా నిలిచారని ఉమ్మడి జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి మనోహర్‌రెడ్డి, పాఠశాల ఎస్ఓ సౌజన్యకుమారి బుధవారం తెలిపారు.

జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపిక

రామగిరి: నసనకోట జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన మేనక, రఘురామ్, విజయరాజు జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం నాగరత్న తెలిపారు. త్వరలో కేరళలో జరిగే జాతీయస్థాయి జూడో పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు.

ప్రతి ఇంటికీ మంచి నీరు

బత్తలపల్లి: ప్రతి ఇంటికీ మంచి నీరు అందించేందుకు కృషి చేస్తామని ఎంపీపీ బగ్గిరి త్రివేణి అన్నారు. బుధవారం విశ్వనాథపురం గ్రామంలో రూ.28.84 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. సర్పంచు కంచనగారి రాజశేఖర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, పోట్లమర్రి సర్పంచు ఆక్కిం దామోదర్, నాయకులు మారెప్ప, బండి నాగభూషణ, ముసలప్ప తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



పథకాల బ్రోచర్లు విడుదల చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

ధర్మవరం: అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వార్డు సచివాలయాల కన్వీనర్ మాసపల్లి సాయికుమార్ తెలిపారు. పట్టణంలోని 21వ వార్డులో బుధవారం 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులో చేసిన అభివృద్ధి పనుల బ్యానర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కత్తె ఆదిలక్ష్మి, వార్డు ఇన్‌చార్జ్‌లు కత్తె పెద్దన్న, చాంద్‌బాషా, కుమారస్వామి, సుబహాన్, నీలూరు ప్రకాష్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

20 ఏళ్ల రోడ్డు కల సాకారం

- సొంత నిధులతో కేఎన్ పాళ్యం–పేరూరుకు మట్టి రోడ్డు వేయించిన ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి



రోడ్డు పనులను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు

కనగానపల్లి: మండలంలోని కేఎస్ పాళ్యం గ్రామస్తులు 20 ఏళ్లుగా ఎదురుచూస్తున్న రోడ్డు కల సాకారమైంది. ఈ గ్రామం నుంచి 5 కి.మీ. దూరంలో ఉన్న పేరూరుకు వెళ్లేందుకు రహదారి సరిగా లేక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. గతంలో ఇక్కడ పాలకులుగా ఉన్న పరిటాల కుటుంబ సభ్యులు ఈ రహదారి గురించి పట్టించుకోలేదు. స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రూ.3 లక్షల తన సొంత నిధులు వెచ్చించి రహదారిపై ఉన్న ముళ్ల కంపలు తొలగించి మట్టి రోడ్డు వేయించారు. గత వారం రోజులుగా జరుగుతున్న ఈ రోడ్డు పనులను బుధవారం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పరిశీలించారు. రోడ్డు పనులు చేపట్టడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుతిప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, నాయకులు గంగుల సుధీర్ రెడ్డి, ఎంపీటీసీలు కృష్ణారెడ్డి, ఆదినారాయణ రెడ్డి, సర్పంచ్ ఆంజనేయులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ఇక పుష్కలంగా నీరు!



తాడిమర్రి: స్థానిక కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో కొంత కాలంగా నెలకొన్న తాగునీటి ఎద్దడి తీరింది. కేజీబీవీలో బోరులో నీటిమట్టం అడుగంటి బోరు వట్టిపోయింది. ప్రిన్సిపాల్ వాణిశ్రీ గత నెల 11న ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో తాగునీటి సమస్యను ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ విజయలక్ష్మీ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి సమస్యను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డికి వివరించగా.. ఆయన మండల పరిషత్ నిధులను విడుదల చేయించారు. బుధవారం సర్పంచ్ బండారు బాలమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు బండారు పెద్దఓబిలేసుల సమక్షంలో ప్రిన్సిపాల్ వాణిశ్రీ బోరును వేయించగా పుష్కలంగా (మూడించులు) నీరు పడింది.

అంగన్‌వాడీ కార్యకర్తల ఆందోళన

తనకల్లు: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు బడా సుబ్బిరెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు సమ్మెబాట పట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు శివన్న, సీఐటీయూ జిల్లా కౌన్సిల్ సభ్యుడు వేమన్న, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం ర్యాలీ

ఎన్‌పీకుంట: తమ సమస్యల పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు బుధవారం ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు సీఐటీయు నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ నాయకుడు నాగరాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కదిరిలో..

కదిరి టౌన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె చేశారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు మాబున్నీషా, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జీఎల్ నరసింహులు మాట్లాడుతూ వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు సర్వీసులు మరిన్ని నడుపుతాం



ప్రయాణికులతో మాట్లాడుతున్న డీఎం మైనోద్దీన్

కదిరి అర్బన్: పల్లెవెలుగు సర్వీసులు మరిన్ని నడిపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డీఎం మైనోద్దీన్ పేర్కొన్నారు. బుధవారం ఆయన చాంబర్‌లో డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించారు. చింతామణి బస్టాండ్‌లోకి కదిరి డిపో బస్సులు వెళ్లాలని తనకల్లు మండలానికి చెందిన నాగేంద్ర ప్రసాద్, వెంకటనారాయణ కోరారు. మద్దన్నగారిపల్లి మీదుగా బసిరెడ్డిపల్లికి రాత్రి సర్వీసు నడపాలని సాయినాథ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మసకవారిపల్లి, దొన్నికోటమీదుగా కురుమాల ఓడీసీకి బస్సు నడపాలని నల్లమాడకు చెందిన యతేంద్ర కోరారు. ప్రతి రోజు ఉదయం 8 గంటలకు వేంపల్లి నుంచి తలుపులకు, సాయంత్రం 3–15 నుంచి తలుపులమీదుగా వేంపల్లికి బస్సు నడపాలని రఘు కోరారు. ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డీఎం తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ హరిమోహన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

చేతివృత్తి పనులతో మెరుగైన జీవనం

ధర్మవరం అర్బన్: చేతివృత్తి పనులతో మెరుగైన జీవనాధారం లభిస్తుందని బైరెడ్ సంస్థ డైరెక్టర్ రామారావు, శ్రీ సత్యసాయి ఆర్గనైజేషన్ అధ్యక్షులు సత్యనారాయణమూర్తి తెలిపారు. పట్టణంలోని ఆర్యవైశ్య పాతసత్రంలో చేతివృత్తులపై పలువురికి శిక్షణనివ్వగా బుధవారం ముగింపు సందర్భంగా వారికి సర్టిఫికెట్లు అందించారు. 43 మంది మహిళలకు మగ్గం పనిమీద జర్దోస్ వర్క్, బ్లౌజ్ డిజైన్లు, రెడీమేడ్ జడలు, బొకేలు, శారీ పెయింటింగ్, చీరలపై వివిధ రకాల డిజైన్లు తదితర వాటిపై ప్రత్యేక శిక్షణనిచ్చామని తెలిపారు. కార్యక్రమంలో సత్యసాయి ఆర్గనైజేషన్ సభ్యులు, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

సక్షిప్త సమాచారం

వైఎస్సార్ సీపీ నాయకుడి మృతి



బొమ్మా వెంకటరెడ్డి(ఫైల్)

బత్తలపల్లి: మండలంలోని కాటమకుంట గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బొమ్మా వెంకటరెడ్డి (71) గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. గ్రామంలో అందరితో సఖ్యతగా, తలలో నాలుకగా వ్యవహరించే వెంకటరెడ్డి మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. వెంకటరెడ్డి భార్య బొమ్మా రాములమ్మ నల్లబోయనపల్లి పంచాయతీ నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మృతునికి ముగ్గురు కుమారులు ఉన్నారు. ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

17న ఉచిత గుండె వైద్య శిబిరం

ధర్మవరం అర్బన్: యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 17న నిర్వహించే ఉచిత గుండె వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు వైకే శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని స్వాతిక్లినిక్‌లో బుధవారం కరపత్రాలను విడుదల చేశారు. రామ్‌నగర్ ఉషోదయ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు శిబిరం నిర్వహించనున్నామని తెలిపారు. ఫౌండేషన్ కార్యదర్శి సుకుమార్, కోశాధికారి రాధాకృష్ణ, సభ్యులున్నారు.

నేడు 'డయల్ యువర్ డీఎం'

పుట్టపర్తి టౌన్: డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ఇనయతుల్లా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి 12 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 9959225857 నంబర్‌కు కాల్ చేసి మాట్లాడవచ్చన్నారు.

గంగుల సుధీర్‌రెడ్డికి అభినందన

కనగానపల్లి: వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన మద్దెలచెరువు గంగుల సుధీర్‌రెడ్డికి పలువురు అభినందనలు తెలియజేశారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ అమరనాథ రెడ్డి, జెడ్పీటీసీ మారుతిప్రసాద్, పలువురు మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు బుధవారం సుధీర్‌రెడ్డిని కలసి అభినందించారు. సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో తన సేవలను గుర్తించి బాధ్యతలు అప్పగించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

పుట్టపర్తి టౌన్: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎన్ఎంయూ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం రెండో రోజు పుట్టపర్తి డిపో ఎదుట గేట్ మీట్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ పీఆర్‌సీ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో డిపో అధ్యక్షులు శివశంకర్, ఉపాధ్యక్షులు రవితేజ, రీజనల్ ఉపాధ్యక్షులు తిరుపతమ్మ, డిపో చైర్మన్ గంగులయ్య, కార్యదర్శి బాజ్జాన్, తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్: తమ సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ డిపో గ్యారేజీ ఆవరణంలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఉద్యోగులు చేపట్టిన ధర్నా బుధవారంతో రెండోరోజుకు చేరింది. 56 డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఎన్ఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిమోహన్, ఎస్‌వీ రమణ, రామక్రిష్ణ,గంగన్న, భాస్కర్, గంగాధర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

క్లైయిములను వెంటనే పరిష్కరించండి

పుట్టపర్తి అర్బన్: రాజకీయ పార్టీల నాయకులు, ఆన్‌లైన్, ఆఫ్ లైన్ ద్వారా వచ్చిన క్లైయిములను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ పేర్కొన్నారు. బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో తహసీల్దార్లు, బూత్ లెవల్ అధికారులు, సూపర్‌వైజర్లు, ఇతర ఎన్నికల సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ అర్హులైన ఓటర్లను ఒక్కరినీ తొలగించరాదన్నారు. తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఓ షేక్ జిలాని, డీఏఓ రామాంజనేయులు, కొత్తచెరువు, నల్లమాడ తహసీల్దార్లు దేవేంద్ర, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు

అమడగూరు: అర్హులైన ప్రతి ఒక్కరికి జగనన్న ఇళ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శేషురెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన అమడగూరు పంచాయతీలోని అన్ని గ్రామాల్లో పర్యటించి జగనన్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. కార్యక్రమంలో కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప, పార్టీ పరిశీలకుడు డాక్టర్ సురేష్ తదితరులు ఉన్నారు.

అన్నదానం

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం అయ్యప్ప మాలధారులకు వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.